TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 157 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.01.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## చలిలో యూరియా తిప్పలు



హైదరాబాద్/ నిజాంపేట :అమృత్ తెలంగాణ: యూరియా తిప్పలు మొదలయ్యాయి. ఎముకలు కొరికే చలిని సైతం తట్టుకుంటూ రైతులు బుధవారం తెల్లవారుజామునే లైన్‌లో నిలబడ్డారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో రెండు దుకాణాలకు రెండు లారీల యూరియా వచ్చిందని తెలుసుకొని రైతులు పెద్దఎత్తున తరలివచ్చారు. నిజాంపేటతోపాటు వివిధ గ్రామాల రైతులు వచ్చి యూరియా కోసం నిరీక్షించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. యాసంగి నాటు వేసే సమయం దాటితే ఇబ్బంది అవుతుందని, సమయానికి యూరియా వేయాలని తెలిపారు. అయితే యూరియా కోసం గంటల కొద్ది లైన్‌లో నిలవడం చాలా ఇబ్బందిగా ఉందన్నారు. అధికారులు చొరవ తీసుకొని అందరికీ యూరియా అందించాలని కోరారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి చెప్పారు. మండలానికి 2000 యూరియా బస్తాలు, 12వేల మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలు కేటాయించారని తెలిపారు. మరో రెండ్రోజుల్లో రైతులందరికీ సరిపడా యూరియాను అందిస్తామన్నారు.

యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ : మంత్రి

యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉన్నదనీ, కలెక్టర్లు, ఆయా జిల్లాల్లో ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే రైతుల్లో అనవసర ఆందోళనలు సృష్టించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నుల యూరియాలో ఇప్పటికే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామని వెల్లడించారు. గతేడాది డిసెంబర్‌తో పోలిస్తే ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష టన్నుల యూరియాను అదనంగా కొనుగోలు చేశారని తెలిపారు.

గత రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో సాగు కాగా..ఈ సంవత్సరం 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని పేర్కొన్నారు. అవసరమైన మేరకు రాష్ట్రానికి యూరియా నిల్వలు తెప్పించి ఎప్పటికప్పుడు సరఫరా చేస్తున్నామని వివరించారు. అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లోని అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. యాప్ అమలవుతున్న జిల్లాల్లో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ ఐదు జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్టు వెల్లడించారు.

పక్కదారి పట్టకుండా చర్యలు


రైతులకు సకాలంలో యూరియా అందేలా, పక్కదారి పట్టకుండా చూసేందుకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి ప్రత్యేక అధికారులను నియమించిన విషయం విదితమే. ప్రత్యేక అధికారులు తమ కేటాయించిన జిల్లాల్లో యూరియా నిల్వలు, సరఫరా, అమ్మకాల తీరుపై ఆరా తీస్తున్నారు. కొందరు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి యూరియా అమ్మకం కేంద్రాల్లో తనిఖీలు చేశారు. జిల్లాల వారీగా యూరియా నిల్వలు, అమ్మకాలు, రైతుల అవసరాలపై ఎప్పటికప్పుడు వివరాలను తెప్పించుకుంటున్నారు.

## గోదావరి నీటి మళ్లింపును అంగీకరించం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ఏ రూపంలో మళ్లించినా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారమొక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి ట్రిబ్యునల్ 80 టీఎంసీలకు అనుమతిం చిందనీ, అంతకంటే ఒక్క చుక్కనీరు ఎక్కువ తీసుకెళ్లినా ఉపేక్షించబోమని తెలిపారు. తమ ప్రభుత్వం అడ్డుకోవడం వల్లే గోదావరి–బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ఉపసంహరించుకుందని వివరించారు. దాని స్థానంలో గోదావరి–నల్లమలసాగర్ ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించిందని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), గోదావరి వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యూనల్ (జీడబ్ల్యూడీటీ), పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా ఏపీ తీసుకున్న నిర?యాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే న్యాయ పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాశయాల్లో 200 టీఎంసీల నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నికర జలాలు కాకుండా అదనపు జలాలపై ఆధారపడి ప్రాజెక్ట్ చేపట్టడం సరికాదన్నారు. వరద రాని సీజన్‌లో నికర జలాలను మళ్లిస్తారనీ, ఫలితంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. అదనపు వాటా తరలింపును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏపీ తీసుకుంటున్న ప్రణాళికలు వెలుగులోకి రాగానే తక్షణమే స్పందించి జనవరి 22న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తితో పాటు పర్యావరణ, అటవీ శాఖలకు లేఖలు రాశామని గుర్తు చేశారు. అంతర్‌రాష్ట్ర వివాదాలు పరిష్కారం కాలేదనీ, గోదావరి నది యాజమాన్య బోర్డు నిబంధనలకు విరుద్ధమనీ, వరద నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అనుమతి అవసరమని పేర్కొన్నారు. అయినా ఆంధ్రప్రదేశ్ గతేడాది నవంబర్ 21న డీపీఆర్ టెండర్లను పిలవడంతో, తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 16, 2025న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నెం.1258/2025 దాఖలు చేసిందని తెలిపారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి హక్కులను కాపాడుకోవడమే మా ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. తాము నిర్లక్ష్యం చేస్తున్నామని ప్రతిపక్షాలు చెప్పడం అసత్యమని తెలిపారు. తెలంగాణా నీటి వాటాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చి చెప్పారు.

## తెలంగాణ పర్యాటకానికి మహర్దశ




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృషా?రావు దిశానిర్దేశంలో తెలంగాణ పర్యాటక శాఖ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి సాధించిందని తెలంగాణ పర్యాటక శాఖ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నది. 2025 సంవత్సరంలో పర్యాటక శాఖ సాధించిన ప్రగతిని, 2026లో సాధించబోయే లక్ష్యాలు భవిష్యత్ ప్రణాళికలను ఆ శాఖ అధికారులు ప్రకటించారు.

విజయాలు

ఎకో, మెడికల్, హెరిటేజ్, గ్రామీణ, గిరిజన, సినిమా, వెడ్డింగ్ డెస్టినేషన్, స్పోర్ట్స్ టూరిజంపై దృష్టి సారించి తెలంగాణ టూరిజం విధానం 2025–2030ని అమల్లోకి తెచ్చామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసినట్టు వివరించారు. టూరిజం కాంక్లేవ్ 2025 ద్వారా 30 ప్రాజెక్టులకుగాను రూ.15,279 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగినట్టు చెప్పారు. తద్వారా సుమారు 50 వేల ఉద్యోగావకాశాలు లభించనున్నాయని అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.7045 కోట్ల పెట్టుబడులు, 40 వేల ఉద్యోగాల సృష్టి జరగనుందన్నారు. ముఖ్యంగా ఫుడ్‌లింగ్ గ్లోబల్ సెంటర్ రూ. 3000 కోట్లు, సారస్ ఇన్‌ఫ్రా రూ. 1000 కోట్లు, స్మార్ట్ మొబిలిటీ రూ. 1000 కోట్లు వంటి సంస్థలు భారత పెట్టుబడులతో ముందుకు వచ్చాయని వివరించారు. ప్రపంచ సుందరి పోటీలను ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు. హైదరాబాద్‌ను పెట్టుబడులకే కాకుండా వ్యాపారానికి సురక్షిత, అనుకూలమైన రాష్ట్రంగా నిరూపితమైందని వివరించారు. బతుకమ్మ పండుగను ప్రపంచ వేదికపై నిలబెడుతూ, అతిపెద్ద బతుకమ్మ(19.44 మీటర్లు), 1354 మంది మహిళలతో అతిపెద్ద జానపద నృత్యం ప్రదర్శించి సెప్టెంబరు 29, 2025న రెండు గిన్నిస్ రికార్డులు సాధించామని ప్రకటించారు.

లక్ష్యాలు

2026 సంవత్సరానికి స్పష్టమైన ప్రణాళికను పర్యాటక శాఖ ప్రకటించింది. హైదరాబాద్– సోమశిల–శ్రీశైలం సర్క్యూట్‌లో హెలీ టూరిజం సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేనున్నారు. నాగార్జునసాగర్, సోమశిల, బస్వాపూర్ కొత్త వెడ్డింగ్ డెస్టినేషన్ల అభివృద్ధి చేయనున్నారు. మెడికల్ టూరిజం సొసైటిని స్థాపించి, హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని నిర?యించింది. జనవరి 13, 14, 15న అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ షోలను నిర్వహించనున్నారు. ఇందులో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ, 55 మంది జాతీయ కైట్ ప్లేయర్ల భాగస్వాములు కానున్నారు. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ 2026, జనవరి 16 నుంచి 18 వరకు ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ 15 బెలూన్లల్లో ప్రదర్శన ఉంటుందన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 13, 14న హైటెక్ డ్రోన్లతో వినూత్న ప్రదర్శన ఉంటుందని గుర్తు చేశారు. జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్టు వివరించారు. తెలంగాణ పర్యాటక రంగం కేవలం వినోదానికే పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించే వనరుగా మారుతుందని ఆ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ.713 కోట్లు విడుదల



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో డిసెంబర్‌కు సంబంధించిన రూ.713 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు బుధవారం డిసెంబర్ నెలకు చెందిన రూ.713 కోట్ల బిల్లులనువిడుదల చేశారు. ప్రతినెలా రూ.700 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామంటూ ఉద్యోగ సంఘాలకు ప్రజా ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. జూన్ నెలాఖరులో రూ.183 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఆ తర్వాత ఆగస్టు నుంచి ప్రతినెలా కనీసం రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వచ్చింది. ఉద్యోగుల గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, అడ్వాన్స్‌లకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం విడుదల చేసింది. డిసెంబర్‌కు సంబంధించి రూ.713 కోట్ల పెండింగ్ బిల్లులు విడుదలచేయడంపట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నూతన సంవత్సర వేడుకల్లో నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీలో నుంచి క్షేత్రస్థాయి అధికారులతో సీపీ వీడియో కానారేన్స్ నిర్వహించి సూచనలు సలహాలు చేశారు. ముఖ్యంగా ఈవెంట్ల సమయపాలన, మద్యం విక్రయాలు, ట్రాఫిక్ నిబంధనలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. న్యూఇయర్ ఈవెంట్లు, వేడకలకు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మాత్రమే అనుమతించామని చెప్పారు. ఆ సమయం దాటి వేడుకలు నిర్వహించినా, నిబంధనలకు విరుద్ధంగా సౌండ్ సిస్టమ్స్ వినియోగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు ఈసారి ముందుగానే తనిఖీలు చేపట్టామన్నారు. బుధవారం రాత్రి 7 గంటల నుంచి 120 ప్రాంతాల్లో 'డ్రంక్ అండ్ డ్రైవ్' సోదాలు నిర్వహించినట్టు తెలిపారు. మద్యం మత్తులో పట్టుబడితే భారీ జరిమానా, జైలు శిక్షతోపాటు లైసెన్స్ రద్దు, వాహనాల సీజ్ చేస్తామన్నారు. జనవరి మొదటి వారం వరకు ఈ స్పషల్ డ్రైవ్ కొనసాగుతుందని సీపీ తెలిపారు. మద్యం సేవించిన వారు డ్రైవింగ్ చేయకుండా క్యాబ్ లేదా డ్రైవర్లను ఆశ్రయించాలన్నారు. క్యాబ్, ఆటో డ్రైవర్లు అదనపు చార్జీలు డిమాండ్ చేసినా చర్యలు తప్పవన్నారు.

## భూతల స్వర్గధామం ములుగు ప్రకృతి అందాలు



ములుగు :అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని, సహజసిద్ధ ప్రకృతి అందాలు, భక్తి, ఆనందం, ఆహ్లాదంతోపాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. తాడ్వాయి మండల కేంద్రంలో బుధవారం ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్ లైఫ్‌లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ రేంజ్, తాడ్వాయి హాట్స్, రెండు సఫారీ వాహనాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడ్వాయి హాట్స్ ఆవరణలో ఉన్న వివిధ జాతులకు చెందిన వృక్షాలు, వాటి ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ వివరించారు. ఆ తర్వాత వారంతా సఫారీ వాహనంలో తాడ్వాయి వైల్డ్ లైఫ్ రేంజ్ సుమారు 7 కిలోమీటర్ల మేర పర్యటించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ.. పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు.. ఎకో టూరిజం ఏటూరు నాగారం వైల్డ్‌లైఫ్‌లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ రేంజ్‌లోని తాడ్వాయి హాట్స్‌ను ఆధునీకరణంగా సుందరీకరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు చెప్పారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రపంచ పర్యాటకులను సైతం ఆకట్టుకుంటుందని, రామప్ప సరస్సు మధ్యగల ద్వీపకల్పంలో నూతనంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కొండల మధ్య కాకతీయులు నిర్మించిన లక్నవరం సరస్సు ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని వివరించారు.

# మున్సిపల్ ఎలక్షన్లపై రాజకీయ నాయకులతో సమీక్ష.... జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 31 అమ ృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. వారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితాహొహొరూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్పల గణేష్, శ్రావణ్ రెడ్డి, అజంబిన్ యహీయా, రాము, సయ్యద్ హైదర్, నాందేడపు చిన్ను, భరత్వి, జయ్, మజార్, వినోద్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఎద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



వైద్య అధికారితో సమీక్ష జరుగుతున్న జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 31 అమ ృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర?త సాధించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్స సింగ్ సరోజ, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమ ృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక బొక్కల్‌గూడలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికి గ్రామదేవతకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని, అన్ని వర్గాల ప్రజలకు హక్కులు రాజ్యాంగం ద్వారానే లభిస్తున్నాయని తెలిపారు. విద్య ద్వారా గౌరవం లభిస్తుందని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు ఎలాంటి పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు వారి విద్య, భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత చెడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిపై జిల్లా యంత్రాంగం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ సేవాభావంతో పనిచేయాలని, మంచి పనుల ద్వారా సమాజంలో చిరస్థాయిగా నిలవాలని సూచించారు. గుట్కా వంటి క్యాన్సర్ కారకమైన చెడు అలవాట్లను విడిచిపెట్టి, ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కొత్త సంవత్సరం నుండి మంచి తీర్మానాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధులకు చేతికర్రలు, మంకీ క్యాపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ అశోక్, ఎంఈవో సోమయ్య, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శశికాంత్, తోట విజయ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్, రెవెన్యూ సిబ్బంది ప్రకాష్, కాలనీ వాసులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో వార్డుల విభజన సరి చేయాలి

హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: హుస్నాబాద్ మున్సిపల్ లో ఓటర్ల సంఖ్య పెరుగుదలకు అనుకూలంగా వార్డుల సంఖ్య పెంచాలని బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ కు నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల లిస్ట్ లో తప్పులను సరి చేసే విధంగా కొత్త ఓటర్లను నమోదు చేయాలన్నారు. వార్డుల విభజన సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఓకే కాలనీ లో రెండు మూడు వార్డు లు ఉండడం వలన వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన ప్రజా ప్రజాప్రతినిధులు వార్డు లు అభివ ృద్ధి చేయడానికి కష్టాలు పడుతున్నట్టు కనబడుతుందన్నారు. ఒక కాలనీ లో ఓకే వార్డు పరిధిలో ఉండే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా ఓటర్ల జాభితాలో తప్పుల తడకగా లేకుండా చూసి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.



# నిరుపేదలకు వెచ్చటి చెద్దర్ల పంపిణీ..


బర్త్ డే సందర్భంగా చలిలోగుడిసెల్లో నివసిస్తున్న 25 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

నిర్మల్ జిల్లా కుబీర్ డిసెంబర్ 31అమ ృత్ తెలంగాణ కుబీర్ మండలం పార్డి (బి) గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు సర్పే నితిన్, వారి కుమారుడు మాస్టర్ సర్పే విహాన్‌లి యొక్క పుట్టిన రోజులి సందర్భంగా మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు యం ఆంజనేయులు భైంసాపట్టణంలి చుట్టుపక్కల గుడిసెలు వేసుకొని చలిలో వణుకుతూ జీవిస్తున్న నిరుపేదలకు అభాగ్యులకు దాదాపు 25 మందికి దుప్పట్లు,పండ్లులి పంపిణీ చేయడం జరిగింది. ఈ దుప్పట్ల కొనుగోలుకు సహాయం అందించిన దాతకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపడం జరిగింది.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్....



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 31 డిసెంబర్ 31 అమ ృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రజలందరికీ, జిల్లా అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం 2026 జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివ ృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. గత ఏడాదిలో జిల్లాలో వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో అధికారులు అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో జిల్లా వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. రాబోయే సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించి, జిల్లాను అన్ని రంగాల్లో ముందువరుసలో నిలిపేలా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 సంవత్సరం జిల్లాకు మరింత అభివ ృద్ధి, సమ ృద్ధిని తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాజార్షి షా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



అమ ృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాజార్షి షా హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలవడానికి వచ్చే సందర్శకులకు జిల్లా యంత్రాంగం తరపున ఒక వినూత్నమైన, సామాజిక బాధ్యతతో కూడిన విజ్ఞప్తి చేశారు. సాధారణంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులను కలవడానికి వచ్చే వారు బొకేలు, శాలువాలు, స్వీట్లు తీసుకువచ్చే ఆనవాయితీ ఉందని, అయితే ఈసారి ఆ సంప్రదాయానికి భిన్నంగా, సమాజానికి ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా బహుమతులు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. COME WITH BOOK అనే నినాదంతో, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే వారు పిల్లల సాహిత్య పుస్తకాలను తీసుకువచ్చి పాఠశాల గ్రంథాలయాలకు విరాళంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, పఠన అలవాటు మరింత బలపడుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే బొకేలు, శాలువాల బదులు పేదలకు ఉపయోగపడే వస్తువులను మాత్రమే బహుమతులుగా తీసుకురావాలని సూచించారు. దుప్పట్లు (బ్లాంకెట్స్), పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి వంటివి ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన వస్తువులను జిల్లాలోని పేద ప్రజలకు, నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ వివరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరిని కలవడంతో పాటు, వారి శుభాకాంక్షలను సాదరంగా స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థుల సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం చేస్తుంది

అచ్చంపేట :అమృత్ తెలంగాణ: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ( భారత విద్యార్థి ఫెడరేషన్) అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో 56వ ఆవిరావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు విద్యార్థుల సంరక్షణ కోసం విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేసేది దేశంలో రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ అని గుర్తు చేశారు. విద్యార్థికి ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఎస్ఎఫ్ఐ ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వసతి గ ృహాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు సదుపాయాలు కల్పించడం కోసం, స్కాలర్షిప్లబ్ సమస్యలపై విద్యారంగ సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఎస్ఎఫ్ఐలో విద్యార్థులు సభ్యులుగా చేరాలని సభ్యత్వం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ కార్యదర్శి పరమేష్, డివిజన్ అధ్యక్షులు, సంతోష్, డివిజన్ కమిటీ సభ్యులు విద్యార్థిని, విద్యార్థులు పాగొన్నారు.

# ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విద్యార్థులకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో సంకల్పం తీసుకొని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. బైక్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్, కార్ డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ వాడకూడదని, డ్రింక్ అండ్ డ్రైవ్ అస్సలు చేయకూడదని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. వస్తువుల కొనుగోలుకు పిల్లలను వాహనాలు ఇచ్చి మార్కెట్ కి పంపవద్దని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలను ఇవ్వొద్దని సూచించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ఆటో, పాఠశాల వాహనాల డ్రైవర్లుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫాహిమ సుల్తానా, రంజిత్ కుమార్, రవాణా, విద్యాశాఖల అధికారులు, డ్రైవర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమ ృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదివాసీలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపునిచ్చారు. గుడిహత్నూర్ మండలంలోని గర్కంపేట్ గ్రామంలో బుధవారం ఆదివాసీలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలను నిర్లక్ష్యం చేయకుండా వినియోగించుకోవాలన్నారు. పిల్లలు బడిబయట తిరగకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య అందేలా చూడాలని సూచించారు. అలాగే గుట్కా, తంబాకు వంటి దురలవాట్లను వీడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలని, జ్వరాలు వంటి అనారోగ్య సమస్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్ఎంపీల వద్ద చికిత్స తీసుకోవద్దని స్పష్టం చేశారు. జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గత రెండు నెలల నుంచే మారుమూల ఆదివాసీ గ్రామాలకు దుప్పట్లు పంపిణీ చేయాలని వివిధ శాఖల అధికారుల సహకారంతో ప్రణాళిక రూపొందించినప్పటికీ, ఎన్నికల కోడ్ కారణంగా కొంత జాప్యం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందరరేగా స్థానిక సర్పంచ్ మడావి కేశవ్, ఉపసర్పంచ్ భీంరావ్ గ్రామ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. సోమార్‌పేట్ నుంచి న్యూసోమార్‌పేట్‌కు మంజూరైన బీటీ రోడ్డును త్వరలోనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గర్కంపేట్ పంచాయితీకి అవసరమైన అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఈవో మనోహర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, మండల ప్రత్యేకాధికారి సునీత, డీపీవో రమేష్, ఎంపీడీవో ఇంతియాస్, ఎంపీవో దిలీప్, అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పాఠశాలలోని ఆరు సూత్రలను విద్యార్థులు నిరంతరం అవలంభించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆరోగ్య పాఠశాలలోని ఆరు సూత్రలను విద్యార్థులు నిరంతరం అవలంభించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులు పలు నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసలతో ఆలరించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల ప్రముఖ్యతను తెలియజేసేలా ఉపాధ్యాయులు విద్యార్థులతో తయారు చేయించిన టీఎల్ఎంలను ప్రదర్శించగా కలెక్టర్ తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులను మంచి ఆరోగ్య అలవాట్లవైపు మళ్లించేందుకు చెడు వ్యాసనల దూరంగా ఉంచడం కోసం ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థుల్లో సెల్ేకాన్ఫిడెన్స్ పెంచడంతో పాటు పౌష్టికాహారం, మదాకద్రావ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావం గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల స్టూడెంట్స్ చాంప్లను ఎంపిక చేసి ప్రోత్సహిస్తున్నామన్నారు. అలాగే జనవరిలో ఆరోగ్య పాఠశాలపై పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబర్చి విద్యార్థులకు నగదు. బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో విద్యార్థులు కూడా ఉత్సహంగా ఉంటారన్నారు. తద్వారా చదువుల్లో ఏకగ్రత పెరిగి మంచి ఫలితాలు వస్తాయన్నారు. దీని కారణంగా విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకొవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు, నిర్వహణ, ఇతర ప్రమాణాల ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన

1) ఎం.పి.యు.పి.ఎస్, జమ్డాపూర్ (ఆదిలాబాద్ రూరల్),
2) గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, వికాసం, ఉట్నూర్,
3) ఎం.పి.పి.ఎస్ , యాపల్‌గూడ (ఆదిలాబాద్ రూరల్)
4) MJPTBCWREIS జూనియర్ కాలేజీ (బాలికలు), మావల
5) గిరిజన సంక్షేమ ఆశ్రమ హై స్కూల్ (బాలురు), ఝరి (గాదిగూడ)
6) జెడ్.పి.హెచ్.ఎస్, హస్నాపూర్
7) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బాలక్ మందిర్ (ఆదిలాబాద్ అర్బన్)
8) ప్రభుత్వ యు.పి.ఎస్, ఖానాపూర్ స్ట్రీట్ (ఉర్దూ మీడియం), (ఆదిలాబాద్ అర్బన్)

(8) పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంస పత్రాలను కలెక్టర్ అందించారు. అనంతరం స్టూడెంట్ ఛాంపియన్ లకు కలెక్టర్ ప్రశంస పత్రం, టీ- షార్ట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆరోగ్య పాఠశాల కో ఆర్డినేటర్ అజయ్, ఉపాధ్యాయులు తిరుపతి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుంది



ఊరుకొండ అమృత్ తెలంగాణ:కష్టాల్లో ఉన్న కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసేందుకు సిఐటియు ఎల్లవేళలా అండగా ఉంటుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు అన్నారు. బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శివారులో గల సూర్యలత స్పిన్నింగ్ కాటన్ మిల్ కార్మికులు గత ఐదు రోజులుగా తమ విధులు బహిష్కరించి గేటు ముందు ధర్నా చేస్తుంటే.. సూర్యలత కాటన్ మిల్ యాజమాన్యం పట్టించుకోవడంలేదని.. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సూర్యలత స్పిన్నింగ్ కాటన్ మిల్ వర్కర్స్ చేపట్టిన ఐదవ రోజు సమ్మె సందరరేగా ధర్నాలో పాల్గొని సీఐటీయూ జిల్లా కమిటీ నుండి సంపూర? మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పరశురాములు సీపీఐ(ఎం) నాయకులు ఏపీ.మల్లయ్య పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడుతూ.. సూర్యలత స్పిన్నింగ్ కాటన్ మిల్ నెలకొల్పి 19 సంవత్సరాలు గడుస్తున్న అందులో కార్మిక సంఘం నెలకొల్పకుండా యాజమాన్యం అడ్డుకోవడం దుర్మార్గమైన విషయమని.. అదేవిధంగా పెరిగే ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచకుండా ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ. నాలుగు సంవత్సరాలకు ఒకసారి అగ్రిమెంటు.. పాత కాటన్ మిల్లులో జరిపి వేతనాలు చేయిస్తున్నప్పటికీ ఇందులో పెంచకపోవటం ఏమిటని ప్రశ్నించారు.

# బీర్పూర్ మండలంలో పర్యటించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి






బీర్పూర్ అమ ృత్ తెలంగాణ డిసెంబర్ 31: మండలంలో రోళ్లవాగు అరగుండాల ప్రాజెక్టు పరిశీలించిన మంత్రి జీవన్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి నిధులు మంజూరు అయ్యే విదంగా చర్యలు తీసుకున్నారు.పర్యటనలో భాగంగా కొద్ది నిమిషాలలోనే నిధులు మంజూరు కావడంతో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు. మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి. ధన్యవాదాలు తెలిపారు, రైతులు మత్స్య కార్మికులు యువకులు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డిమాట్లాడుతూ అరగుండాల ప్రాజెక్టు ప్రధాన సమస్య వాటర్ స్టోరేజ్ నిలువ కావలసిన నీరు రోళ్లవాగు వాగులో నుండి రావాలి వాగుపై ఆధారపడినటువంటి కరెంటు మోటార్లు 100కు పైన ఉండడం తోని కిందకు నీరు దిగడం ఇబ్బందికరమైపోయింది వచ్చిన వారం రోజులలో వాగు సి పేజీకి పోయింది మళ్లీ అరగుండాల ప్రాజెక్టుకు చేరాలి అంటే రెండు రోజులు నీరు పొడగిస్తే కానీ నీరు చేరే అవకాశం లేదు రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతోని %జజు% గారితో మాట్లాడి %ఐ53 12ా% దాదాపు 500 క్యూసెక్కులు 12 %ా% కి పెంచుకోవడంతోని నీరు చేరుకుంటుంది అరగుండాల కెనాల్ గేట్ విరిగిపోవడం జరిగింది దీనిని మరమ్మతులు చేయడానికి 75,000 అంచన తోని కింది కెనాల్ కూడా డిస్ట్రిబ్యూషన్ సిస్టం మొత్తం జంగల్ నిండి పోయింది NRGS ద్వారా కాలువలను మరమ్మత్తులు చేసుకునే అవకాశం ఉంటే బాగుంటుంది లేకపోవడంతోని రెండు లక్షల రూపాయల అంచనా తోని రూపొందిస్తే మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతోనే వారు కలెక్టర్ తో మాట్లాడి 75000 రూపాయలతో స్లూయిస్ గేట్ల మరమ్మత్తులతో పాటుగా కాలువ శుద్ధి చేస్తేనే గాని కిందికి నీరు వచ్చే అవకాశం ఉంటుంది రోళ్లవాగు గతంలో ఉన్న .25 టిఎంసిని నిలువ చేసుకోవడం కొరకు ఫారెస్ట్ వారు కూడా అభ్యంతరం తెలపలేదు 25 టి ఎం సి కంటే అదనపు స్టోరేజ్ దానికి అదనపు రిజర్వ్ ఫారెస్ట్ గురవుతున్న దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లియరెన్స్ కొరకు పంపారు 25 టీఎంసీ నీరు స్టోరేజ్ చేసుకున్నట్లయితే రోళ్లవాగు దిగువ భాగాన బీర్పూర్ నరసింహులపల్లె తుంగూరు కొల్వాయి కమ్మునూరు అరగుండాలకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంటుంది ఎగువ భాగాన చెర్లపల్లి కండ్లపల్లి మంగేళ రంగసాగర్ నుండి వస్తాయి మూడు గేట్లు ఆర్డర్ ఇవ్వడం జరిగింది రెండు వారాల లోపల తయారు అవుతున్నాయి గేట్లు అమర్చినట్టు అయితే రబి కాకుండాభవిష్యత్తులో కూడా ఇబ్బంది ఉండదు అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తాం

## - సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్



అమృత్ తెలంగాణ మెట్ పల్లి31 : పేదలకు సాయం చేయడానికి ఫౌండేషన్ సేవలను మరింత విస్తరిస్తామని మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మెట్ పల్లి సైనిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన పుసులూరి నవ్య అను మహిళ సహకారంతో రోడ్డు పక్కన ఉండే అభాగ్యులకు చలికాలంలో రక్షణగా దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే మరికొన్ని నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. అలాగే మెట్ పల్లి పెద్దమ్మ దేవాలయం వద్ద ఉన్న గోశాలకు నెలకు సరిపడా పశుగ్రాసం అందించారు. ఈ సందరరేగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అరిగెల రాకేష్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఫౌండేషన్ తో పాటు కొంతమంది ఉదార స్వభావంతో అందిస్తున్న ఆర్థిక సహాయంతో శివ కార్యక్రామాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సైనిక్ ఫౌండేషన్ సభ్యులు పోతుగంటి వినోద్, మిట్టపల్లి కార్తీక్, కోయల్కర్ హరీష్, కురుమ శెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న దాబా ఓనర్ పై కేసు.

**ఇచ్చోడా పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్స్ దాబా పై కేసు నమోదు.**
**దాబా యజమానులు నిర్వాహకులు నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహించాలి.**
**అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై చర్యలు తప్పవు.**
**ఇచ్చోడా సీఐ ఎస్ హెచ్ ఓ బండారి రాజు.**



అమ ృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చోడ మండలం బజార్హత్నూర్ వెళ్లే దారిలో ఉన్నటువంటి ఫ్రెండ్స్ దాబా యజమాని చంద్రశేఖర్ S/O లక్ష్మారెడ్డి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఇచ్చోడ ఎస్హెచ్ఓ సిఐ బండరి రాజు తెలిపారు. గత కొద్దిరోజులుగా వైన్స్ షాప్ నుండి అక్రమంగా మద్యం తీసుకువచ్చి దాబా నందు మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రాగా తనిఖీ చేసిన సిబ్బందికి మద్యం అమ్ముతున్నట్లు పట్టు పడడం జరిగిందని తెలిపారు. దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అనుమతులు లేవని అనుబంధనలో అతిక్రమించిన ధాబా యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు

# ఘనంగా అరుగుల స్వామి ఉద్యోగ విరమణ వేడుకలు




జ్యోతి ప్రజ్వల చేస్తున్న డైట్ కాలేజ్ ప్రిన్సిపల్




ఉద్యోగ విరమణ సభ వేదికపై ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు




సన్మాన మహోత్సవానికి హాజరైన ప్రజలు





ఉద్యోగ విరమణ పొందిన స్వామి వాణి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ పట్టణంలోని బ్రాహ్మణ యుపిఎస్ స్కూలుకు చెందిన ప్రధాన ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ ప్రముఖుల ముందర మరియు పిల్లల ముందర ఉద్యోగ వీడ్కోలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమయ్య మాట్లాడుతూ స్వామి టీచర్ ఏ స్కూల్లో అయితే ఉంటే ఆ స్కూలు అభివృద్ధి చేశాడని ఎంఈఓ తెలిపారు విద్యార్థుల పట్ల కూడా మంచి స్వభావం ఉన్నదని ఎంఈఓ తెలియజేశారు ఉద్యోగ విరమణ పొందిన స్వామి కుమారుడు రజినీకాంత్ మాట్లాడుతూ జీవితం సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని నాకు ఎటువంటి సహాయం అందించక పోయినా సమాజానికి ఉపయోగపడే విధంగా మా నాన్న ఉండాలని మరియు ఆరోగ్యం ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నాను తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాలు మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు

# భైంసాలో బుధవారం - ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

## ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 9 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదుదారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:


ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!



సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహణ ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?



బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హోస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హోస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి -కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'



'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్పీ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ - మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఫ్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి - వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.






ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com